# ప్రకృతిని డబ్బుతో విలువ కట్టలేం Episode-26

## (Nature Can't be evaluated in terms of MONEY)

## ఓపెనింగ్ పార్ట్ అఫ్ ది టైటిల్ సాంగ్

## గత ఎపిసోడ్ గూర్చి సంక్షిప్త సమ భాగం – ప్రస్తుత ఎపిసోడ్ తో గల అనుభంద వివరణ

## - పార్ట్ ఆఫ్ ది టైటిల్ సాంగ్ -

## కళాకారులు

1. సునిల్ ( సు ) : పి ఐ ఓ మరియు అమెరికా లో విజయం సాధించిన వ్యాపారవేత్త.

2.శర్మాజీ ( శ ) : సునిల్ తండ్రి మరియు విశ్రాంత ఉపాద్యాయుడు.

3.దినేష్ ( ది ) : శర్మాజీ పొరుగువాడు .

4.ప్రదీప్ ( ప్ర ) : దినేష్ సహంగ్వాయి.

5.ఉమాకాంత్ ( ఉ ) : శర్మాజీ స్నేహితుడు, అతడి స్వగ్రామ వాసి.

6.యాంకర్/ అనౌన్సర్ ( యా ) : ఫర్ వాయిసింగ్

దృశ్యం : ఉదయం పూట పక్షుల అరుపులు కొద్ది మంది బిగ్గరగా మాట్లాడుతూ నవ్వుతుంటారు.

– తత్సంబంధ ధ్వనులు –

| | |
|---|---|
| దినేష్ | మీరు నా మాట వింటున్నారా ? దయచేసి టి.వి. సౌండ్ పెంచండి. సునిల్ వస్తున్నాడు. చూడండి...చూడండి...అతనక్కడ ఉన్నాడు. మన సునిల్. |
| | (టి.వి. మరియు యాంకర్ గొంతు పెరుగుతుంది ) |
| యాంకర్ | ప్రేక్షకులారా....ఇదిగో...సునిల్ ఇక్కడున్నాడు...అంటే సునీల్ శర్మ. ప్రపంచంలో మన దేశాన్ని తలెత్తుకునేట్లు చేసిన వ్యక్తి... |
| సునిల్ | ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఏంతో గర్వకారణం. అదీ మన దేశ ప్రేక్షకులతో |
| యాంకర్ | మీరు గత 10 సంవత్సరాలుగా అమెరికా లో ఉన్నారు. అయినా మీ హిందీ  ఇప్పటికీ ఏంతో బాగుంది. సునిల్ గారూ...మీరీ మధ్య "బిజినెస్ మ్యాన్ అఫ్ ది ఇయర్" అవార్డు అందుకున్నారు గదా. మీరెలా అనుభూతి పొందుతున్నారు ? దాన్ని మీరెలా స్వీకరిస్తున్నారు ? |
| సునిల్ | నాకు ఈ అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉంది. ఇదంతా మీ మద్దతు సహకారం వల్లే సాధ్యపడింది. పైగా అది నా సహచరుల కృషి ఫలితమే. మీకు మరో మారు ధన్యవాదాలు. |
| వాయిస్ | మీ కంపెనీ ఐ.టి, గనులు, రియల్ ఎస్టేట్ మొదలగు రంగాల్లో పనిచేస్తుంది. మీరిప్పుడు విద్యారంగలో ప్రవేసిస్తున్నారు. అద్భుతం. |
| సునిల్ | వినండి...మిత్రులారా..విద్య వ్యాపారం కాదు. ఇప్పుడు విద్యారంగం లో జరుగుతున్నదంతా మంచిది కాదు. నేను దానికి వ్యతిరేకం.ఇది నా డ్రీమ్ ప్రాజెక్ట్. దీంట్లో ఎవరూ పెట్టుబడి పెట్టడం లేదు. నా స్వంత కంపనీ కూడా. |
| | – టి.వి. ధ్వని తగ్గిపోతుంటుంది – |
| దినేష్ | ఓహ్ మై డియర్ శర్మా జీ. సునిల్ ఏంతో గొప్ప పని చేశాడు. |
| ప్రదీప్ | నువ్వు సరిగా చెప్పావ్ దినేష్. అతడు స్కూల్ లో చదివేటప్పుడు, తరగతి లో మొదటివాడుగా ఉండేవాడు. ఇప్పుడు వ్యాపారంలో గొప్ప విజయం సాధించాడు. ఇప్పుడతడు బోధించి, శిక్షణ ఇచ్చి |

ఇతరులను తనలా చేయాలనుకుంటున్నాడు.

ఉమాకాంత్ బాగా చెప్పావ్ ప్రదీప్. అతడు ఐ.ఐ.టీ లో ప్రధముడిగా వచ్చినప్పుడు శర్మా జీ పెద్ద పార్టీ ఇచ్చాడు. ఆ రోజు నాకింకా గుర్తుంది. ఆ పార్టీ ఎంత బాగా ఉంది ? అది మీకు గుర్తుందా ?

దినేష్ డియర్ ఉమాకాంత్ నీ కొక్కడికే కాదు. మా అందరికీ ఆ సంఘటన బాగా గుర్తుంది. సునిల్ సాధించిన గొప్ప విజయాన్ని జరుపుకోవడానికి మన మిక్కడ చేరాం. నే సరిగానే చెప్పానా శర్మాజీ.

( శర్మాజీ మరేదాని గూర్చో తీవ్రంగా ఆలోచిస్తుంటాడు )

శర్మాజీ ఏంటి ? ఏంటి ? అవును....అవును దినేష్ జీ. ఆ సంఘటనను మనం జరుపుకోవడం ఏంతో మంచిది.

ప్రదీప్ కానీ శర్మ గారూ..మీ ముఖం మరేదో చెబుతుంది. మీరొక ఉపాధ్యాయుడిగా ఉన్నారు. సమాజ సేవలో జీవితాన్నే గడిపేశారు. మీ అబ్బాయి కూడా అదే రంగంలో ఉన్నాడు. మీకు సంతోషంగా లేదా ?

శర్మాజీ ప్రదీప్ అదలాకాదు. నా కొడుకు సాధించిన విజయం పట్ల ఏంతో సంతోషంగా ఉన్నా . నా స్వంత విద్యతో కాదు.

దినేష్ దానర్ధమేంటి ? మీరు అంకిత భావంతో కృషి చేయడం వల్లే సునిల్ తన జీవితంలో ఇందంతా సాధించాడు. మన దేశంలో ఏంతో మంది విద్యార్థులు ఉన్నత పదవుల్లో ఉన్నారు కూడా. ఇదంతా మీ కృషి వల్లే. మీరందించిన విద్యవల్లే కదా.

ఉమాకాంత్ బాగా చెప్పావ్ దినేష్.

శర్మాజీ నేను బోధించిన విద్య వల్ల కాదు. వారెంతో శ్రమపడి ఉన్నత స్థానాలకు చేరారు. వారి సామర్ధ్యం వల్లే జీవితంలో విజయం సాధించారు.

ప్రదీప్ కాని మీ కృషిని ఎవరూ మరచిపోలేరు. మీరెందుకు సందేహ పడుతున్నారు ?

శర్మాజీ మా తండ్రి కూడా ఒక పాఠశాల ఉపాధ్యాయుడే. ఆ రోజుల్లో ప్రతి

స్కూల్ కు కొద్ది ఎకరాల భూమి ఉండేది. శ్రమ విలువ అక్కడే తెలుసుకొన్నా. శ్రమ చేయడం మాకెంతో ఇష్టం. అక్కడే సేద్యం పైనా ఇష్టం ఏర్పడింది. అలాగే ప్రకృతిని ప్రేమించడం కూడా.

దినేష్ అవును శర్మాజీ....ఆవిషయం మాకిప్పటికీ గుర్తుంది.

శర్మాజీ కాని దినేష్ గారూ. ఇప్పుడు గ్రామాల్లో ఏదీ మిగలలేదు. మన వారసత్వాన్ని ఎవరూ పరిగణలోకి తీసుకోవడం లేదు.

ప్రదీప్ శర్మ గారూ...మీరేం చెప్పాలనుకొంటున్నారు ? పెరుగుతున్న జనాభా వల్ల సాగుపై విపరీతంగా ఒత్తిడి ఏర్పడుతోంది.

ఉమాకాంత్ నువ్వు సరిగానే చెప్పావ్ ప్రదీప్. మన మన వ్యవసాయోత్పత్తి ఎంతో ఉచ్ఛస్థితికి చేరింది.

శర్మాజీ ఈ ప్రకృతి మనపై ఏంతో దాదృత్వం చూపుతోంది.

శర్మాజీ ఉమాకాంత్ ....ప్రకృతిని మనం డబ్బుతో విలువకడుతుంటాం. వనరులను కొల్లగొట్టి మనం సామ్రాజ్యాలు సృష్టించాం.

ప్రదీప్ శర్మ గారూ..ప్రకృతిలో ఉన్నదంతా మానవ వినియోగానికే కదా.

శర్మాజీ ఇక చాలు ప్రదీప్. నేనీ విషయంలోనే విఫలమయ్యా. అంటే ప్రకృతిని డబ్బుతో విలువ కట్టాలంటావా?

దినేష్ శర్మగారూ.....ప్రస్తుత సందర్భాన్ని తీసుకొంటే మనం మరోవిధంగా ఆలోచిస్తుంటాం. మన సహజ వనరులను ఎలా వినియోగించు కొంటున్నామనే దానిపైనే మన మనుగడ ఆధారపడి ఉంటుంది. మన ఆర్థిక స్థితి దాని పైనే ఆధారపడి మనుగడ సాగిస్తుంది.

ఉమాకాంత్ నువ్వు సరిగానే చెప్పావ్ దినేష్. శర్మ గారూ మనకు విజ్ఞానం ఉంది. దాన్ని ఉపయోగించి ప్రకృతి వనరులను సంరక్షించుకోవచ్చు.

శర్మాజీ ఉమాకాంత్. ఇది మన సంకుచిత ఆలోచనా విధానం. ప్రకృతి మన అత్యాశలు తీర్చడానికి లేదు. మనం ఎంతో తెలివైన వాళ్ళం. దాన్ని మనం కోరుకున్నట్లుగా వినియోగించుకోగలం. మన జీవన విధానం ప్రకృతిని ఏంతో బలహీనపరిచింది. కార్బన్ డై ఆక్సైడ్ స్థాయిలు 410 పి.పి.యం కు చేరాయి.

| | |
|---|---|
| దినేష్ | అవును శర్మ గారూ మీరు కరెక్ట్ గా చెప్పారు. కార్బన్ డై ఆక్సైడ్ స్థాయి రెండువందల మిలియన్ సంవత్సరాల క్రితం కన్నా ఎక్కువ కావచ్చు. |
| ప్రదీప్ | అంటే రెండు కోట్ల సంవత్సరాల క్రితం సంగతన్న మాట. అప్పుడు అదొక తీవ్ర సమస్య గా ఉండేది. |
| శర్మాజీ | ప్రదీప్ గారూ ప్రారంభం నుండి నేను అదే సమస్య గూర్చి మాట్లాడుతున్నా. చాలా కాలం నుండి మనం దాన్ని కొల్ల గొడుతున్నాం. ఇదంతా మన దురాశ వల్లే. మానవుడి కోరికలన్నీ ఆర్థిక లాభాలకు సంబంధించినవే. అతడికి డబ్బే లోకం. అంతకు మించి అతడు ఆలోచించలేడు. |
| ఉమాకాంత్ | శర్మ గారూ...వనరులకు మించి....మన ప్రకృతికి మరేదైనా ప్రాముఖ్యత ఉందంటారా ? |
| ప్రదీప్ | ఉమాకాంత్...శర్మ గారిని నేను ఇదే ప్రశ్న అడుగుతున్నా, పెట్రోలియం లభించిందనుకోండి. దాన్నెవరు ఉపయోగిస్తారు. దాన్ని  మానవులే కదా ఉపయోగించాల్సింది. కోతి లేక మరేదైనా వన్య జంతువు వాడుకోదుగా |
| | ( అందరూ నవ్వుతారు ) |
| శర్మాజీ | ప్రదీప్ నువ్వొక ప్రశ్న లేవనెత్తావ్. ఎలుగుబంటి వంటి వన్య జంతువులు కొంత ప్రాముఖ్యత కలిగి ఉన్నాయి. మనకు ఆనందం కలిగిస్తాయి.ఓ.కే నన్నో ప్రశ్న అడగనివ్వండి. మీరెప్పుడైనా 'కీస్టోన్ స్పెసీస్' గూర్చి విన్నారా ? |
| ప్రదీప్ | ఏంటీ.....కీస్టోన్ స్పెసీసా ? అంటే స్టోన్ స్లాబ్ లా. లేదు శర్మాజీ మేమెప్పుడూ ఆ విషయం వినలేదు. మాకు ఏ కీ స్పెసీస్ లేదా స్టోన్ స్పెసీస్ గూర్చి తెలియదు. |
| | ( అందరూ నవ్వుతారు ) |
| ఉమాకాంత్ | నవ్వడానికిది సమయం కాదు. సీరియస్ గా ఉండండి. శర్మ గారు ఓ ముఖ్యమైన ప్రశ్న లేవనెత్తాడు. ప్రదీప్ నువ్వెంతో సమయం |

తీసుకొన్నావ్. మన జర్నలిస్ట్ మిత్రుడు పర్యావరణం పై కొన్ని పుస్తకాలు చదివినట్టున్నాడు. కానీ అలా కాదు. అతడి దృక్పధాలు ఏంతో స్పష్టం గా ఉన్నాయి. ( నవ్వుతూ )

దినేష్ చాలా బాగా చెప్పావ్ ఉమాకాంత్. దయచేసి కీస్టోన్ స్పెసీస్ గూర్చి కొంత వివరించండి.

శర్మాజీ ప్రదీప్ విశాల దృక్పధంతో చూస్తే......కీస్టోన్ స్పెసీస్ అన్నది ఓ వన వ్యవస్థ లో కీలక పాత్ర నిర్వహించే జంతువులు లేదా మొక్కలని చెప్పవచ్చు.

ప్రదీప్ అంటే శర్మ గారూ.....దానర్ధమేంటి ?

దినేష్ ప్రదీప్ గారూ కొంచెం ఆగండి.అంత తొందరెందుకు ? మీరా ప్రశ్న లేవనెత్తకపోయినా శర్మ గారు కొన్ని ప్రాధమిక ఉదాహరణలు చెప్పేవారు. శర్మ గారూ మీరు కానివ్వండి.

శర్మాజీ అవును దినేష్....కీస్టోన్ స్పెసీస్ లేనట్టయితే ఆవరణ వ్యవస్థ పూర్తిగా ధ్వంసమై పోతుంది.

ఉమాకాంత్ ఓహ్...అవంత ప్రాముఖ్యత కలవా ......!

శర్మాజీ అవును ఉమాకాంత్.ఆవరణ వ్యవస్థలో అన్ని జాతులు ఒక దానిపై మరొకటి ఆధారపడి ఉంటాయి.వాటిలో ఒకటి కీస్టోన్ స్పెసీస్ గా వ్యవహరిస్తుంది.అదొక్కటి పాడైతే ఆవరణ వ్యవస్థ అంతా పాడవుతుంది.ఒక్కోసారి పూర్తిగా ధ్వంసమై పోవచ్చు కూడా.

ప్రదీప్ శర్మ గారూ....దయచేసి కొన్ని ఉదాహరణ లివ్వండి.

దినేష్ ప్రదీప్ ఇంతటితో ఆగేట్లు లేడు ( నవ్వుతూ )

శర్మాజీ ఇందుకెన్నో ఉదాహరణలున్నాయి. ఉత్తర అమెరికాలోని సానొరాన్ ఎడారిలో ఎన్నో కాక్టస్ మొక్కలున్నాయి. ప్రపంచంలో అతి చిన్న పక్షులైన, హమ్మింగ్ పక్షులు ఎడారిలో పరపరాగ సంపర్కం నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్నాయి.

ఉమాకాంత్ ఆశ్చర్యకరం. హమ్మింగ్ పక్షుల వల్ల అంత ఉపయోగం ఉందా..నాకీ విషయం తెలియదు.

శర్మాజీ ఉమాకాంత్ నీకీ విషయం తెలుసా ? అమెరికన్ ఎడారిలో

| | |
|---|---|
| | హమ్మింగ్ పక్షుల సంఖ్య తగ్గిపోతుంది. బాఫెల్ గడ్డి జాతి అక్కడి ఆవరణ వ్యవస్థనంతా ఆక్రమించింది. ఈ గడ్డి స్థానిక జాతులపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. |
| ప్రదీప్ | అంత నష్టకరమా ! |
| శర్మాజీ | అదే విధంగా 1969 లో ప్రొఫెసర్ రాబర్ట్ టి.పెన్ అనే శాస్త్రజ్ఞుడు మహా సముద్రం నుండి ఒక జాతి స్టార్ ఫిష్ ను తొలగించాడు.ఆ తరువాత 25 సంవత్సరాల కాలంలో ఒక జాతి ఆయిస్టర్ ఆ ప్రాంత మంతా విస్తరించడం కనుక్కోబడింది. అలాగే ఆ ప్రాంతం నుండి 10 వెన్నెముక లేని జాతులు అదృశ్యమయ్యాయి. ఎంత ఆశ్చర్యకరం ? |
| దినేష్ | ప్రొఫెసర్ పైన్ ఎంత నష్టం కలిగించాడు. |
| శర్మాజీ | కీస్టోన్ స్పెసీస్ అన్న పదాన్ని ప్రొఫెసర్ పెన్ సృష్టించాడు. ఆవరణ వ్యవస్థలో నాటి ప్రాముఖ్యతనూ వివరించాడు. అంతకు ముందు ప్రకృతి, దాని వనరుల కోసమే సృష్టించబడ్డాయని భావించేవాళ్ళం. ప్రకృతి మనకు ఊహించలేనంత లబ్ది చేకూర్చుతోంది. |
| ప్రదీప్ | అవును...మన ఎలుగుబంటి లాగా....( నవ్వుతూ ) |
| శర్మాజీ | ప్రదీప్ ఇలా ప్రతిదాన్నీ తేలికగా తీసుకోవడం మంచిది కాదు. అంతెందుకు ఎలుగుబంటి కూడా ఎంతో ముఖ్యమైన కీస్టోన్ స్పెసీసే. ఉత్తర అమెరికాలో కనిపించే గ్రిజ్లీ బియర్ ఆవరణ వ్యవస్థ, ఆహార గొలుసులో ఎంతో కీలకమైన లింక్. ఈ ఎలుగుబంటి సాల్మన్ చేపలను తిని బ్రతుకుతుంది. ఇది బెర్రీ విత్తనాలను అటవీ ప్రాంతమంతా వ్యాప్తిచేస్తుంది. |
| ప్రదీప్ | ఓహ్...ఒకవేళ గ్రిజ్లీ బియర్ అంతరించిపోతే, మొత్తం ఆవరణ వ్యవస్థంతా ధ్వంసమై పోతుంది. |
| ఉమాకాంత్ | శర్మ గారూ...ప్రకృతి ప్రాముఖ్యత గూర్చి మరింతగా వివరించరూ. |

| | |
|---|---|
| శర్మాజీ | తప్పకుండా....తప్పకుండా. ఆక్సిజన్ అన్నది మనకు ప్రకృతి అందించే అతి ముఖ్యమైన బహుమతి. డబ్బుతో దాని విలువ కట్టగలమా ? మొక్కలు, వృక్షాలు, గుల్మాలు మరియు పొగలు భూగోళానికి ఆక్సిజన్  ను అందిస్తాయి. భూమిపై ఉన్న జీవరాసులన్నిటికీ దాన్ని అందిస్తాయి. ప్రకృతి ప్రాముఖ్యత చెప్పడానికి ఇదొక్కటి చాలు. |
| ప్రదీప్ | మా తండ్రి ఊపిరితిత్తుల వ్యాధి తో బాధపడుతుంటే, అతడికి ఆక్సిజన్ సిలిండర్ ద్వారా అందించాడు. |
| దినేష్ | ప్రదీప్. అది సరైనదే. కానీ యంత్రాలను నడపడానికి విద్యుత్తు అవసరం. అలాగే యంత్రాన్ని కొనడానికి డబ్బు అవసరం. ఒక్క పైసా తీసుకోకుండా ప్రకృతి ఈ పనులను చేస్తోంది. |
| ఉమాకాంత్ | మనం ఇప్పటి దాకా వినియోగించుకొన్న ఆక్సిజన్ మరియు విద్యుత్తు ఖరీదు కడితే ఆ అప్పును తీర్చడం అసాధ్యం. ఆ అప్పు తీర్చడానికి ఎన్నో తరాలు పడుతుంది. |

| | |
|---|---|
| దినేష్ | ఎలాంటి చార్జీ లేకుండా ప్రకృతి మనకెంతో అందిస్తోంది. ఫలాలు, కూరగాయలు, ధాన్యాలు మొదలగున వన్నీ ప్రకృతి ఉచితంగా తన ప్రయోగశాలల్లో ఉత్పత్తి చేస్తోంది. మానవ జాతి ఏంతో వేగంగా పురోగమిస్తోంది. అయినప్పటికీ ఇంతటి జీవ వైవిద్యాన్ని సృష్టించలేక పోతోంది. పైగా వీటన్నిటినీ మనం ధ్వంసం చేస్తున్నాం. |
| ప్రదీప్ | ( చిన్న గొంతులో ) మీకీ విషయం తెలుసా ? ప్రయోగశాలల్లో కృత్రిమ మాంసం తయారు చేయడానికి శాస్త్రజ్ఞులు ప్రయత్నిస్తున్నారు. |
| ఉమాకాంత్ | అలాగైతే ప్రదీప్ ...బర్గర్ కోటి రూపాయలకన్నా ఎక్కువ |

ఖరీదౌతుంది. అంత ధర పెట్టి ఎవరు తింటారు ? ఒకవేళ అది చౌక అయినా అందుబాటులో ఉన్నా, దాని నాణ్యత ఎలాంటిదో ఎవరికి తెలుసు ? దాని వినియోగం ఏ ప్రతికూల ప్రభావాలు చూపుతుందో. ఆఖరి ఫలితం తెలిసే నాటికే ఎన్నో తరాలు గడిచిపోతాయి.

----నవ్వులు -----

శర్మాజీ — బాగా చెప్పావ్ ఉమాకాంత్. కాని ఆ విషయం, ఆలోచిస్తూ ఉండు. పట్టణ రణ గొణ ధ్వనులకు దూరంగా ఎక్కడికి వెళ్ళాలనుకుంటావ్ ? నువ్వేం ఇష్టపడతావ్ ? కాంక్రీట్ అరణ్యాలా లేక అందమైన ప్రకృతి దృశ్యాలా. ప్రకృతి అందాలను, చల్లని పిల్ల వాయువులను అనుభవించడానికి నీకేం ఖర్చు కాదు. ప్రకృతి ఎవ్వరి నుండీ ఏమీ వసూలు చెయ్యదు.

దినేష్ — ఈ రోజుల్లో ప్రకృతి అందాలను చూడటానికి సైతం కొందరు చార్జీ వసూలు చేస్తున్నారు. ప్రకృతిని సైతం వ్యాపారీకరణ చేస్తున్నారు.

శర్మాజీ — అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని చూసి మనం గర్వ పడుతుంటాం. కాని జ్ఞానం ఎక్కడుంది ? ఏమీ చేయలేక పోయాం. ఒక ఓజోన్ పొరను నిర్మించడం సాధ్యపడలేదు. ఏదీ పురోగతి ? ఆమ్లజని వలయానికి ప్రకృతి ఏమైనా వసూలు చేస్తోందా ? అవును...అవును. పట్టణాల్లో చెత్త ఎత్తడానికి మనం డబ్బులు చెల్లించాల్సి వస్తోంది.

ప్రదీప్ — ప్రకృతికి జరిగే నష్టాన్ని డబ్బులో పూడ్చలేం. శర్మ గారూ మీరు సరిగా చెప్పారు. కాని మనం బ్రతకడానికి అడవికైతే వెళ్ళలేం కదా. అభివృద్ధి కూడా ప్రకృతి లో భాగమే. అది అభివృద్ధి సూత్రం పై ఆధారపడి పనిచేస్తోంది.

శర్మాజీ — ప్రదీప్ బాగా చెప్పావ్. అభివృద్ధి అనేది ఒక నిరంతర ప్రక్రియ. కాని మనం అభివృద్ధి మరియు నాశనం అంటే ఏమిటో బాగా అర్థం చేసుకోవాలి. ప్రపంచంలో యుద్ధాలు జరుగుతున్నాయ్. కొన్ని ప్రత్యక్షంగా మరికొన్ని పరోక్షంగా. ఇందుకు ఎవర్ని నిందిస్తావ్ ?

దినేష్ — ఇందుకు అనేక కారణాలున్నాయి. కాని ఆర్థికపరమైన దురాశ

ముఖ్య కారణంగా చెప్పవచ్చు.

శర్మాజీ — రైట్ దినేష్. కాని మనం మానవ నాగరికత పురోగమిస్తోందంటున్నాం. ఇదేనా అభివృద్ధికి సగం కన్నా ఎక్కువ జనాభా దారిద్ర రేఖకు దిగువగా ఉన్నారు. ఎన్నో అసమానతలున్నాయి. కొందరికి అపరిమితంగా ఉంటే మరికొందరు కోరతలతో బ్రతుకుతున్నారు.

ఉమాకాంత్ — అంటే అభివృద్ధి అనేది కొందరి కోసమే అన్నట్టు ఉంది. 80 శాతం ప్రపంచ వనరులు ఒక శాతం జనాభా చేతిలో ఉన్నట్లు ఒక అధ్యయనం చెబుతోంది.

శర్మాజీ — ఈ ప్రకృతి నుండి మనం ఒక గొప్ప పాఠం నేర్చుకోవచ్చు. ప్రకృతి ఎంతో దయ గలది. ఎప్పుడూ మనకేదో ఇస్తూనే ఉంటుంది. మరోవైపు మనం కేవలం దోపిడీ దార్లమే. ఈ సమస్యకు మూల కారణం ఇదే. అదే ప్రశ్న నేటి యువతరాన్ని అడుగుతున్నా. ప్రకృతి సంరక్షణ కోసం వారేం చేస్తున్నారు ?

ప్రదీప్ — శర్మాజీ...మీ సందేశంలో ఎంతో నిగూడార్థం ఉంది. ప్రకృతి మాత మనకు ఇస్తున్న దాన్ని తిరిగి ఇవ్వలేం. గాలి, నీరు, నేల మొదలగునవి జీవించడానికి ప్రాధమికంగా అవసరం. అవి మనకు ప్రకృతి ప్రసాదించిన బహుమతులు. తెలిసో, తెలియకో మనం ప్రకృతి వనరులను దోచుకొంటున్నాం.

ఉమాకాంత్ — బాగా చెప్పావ్ ప్రదీప్. శర్మ గారూ ప్రకృతి నుండి మనం ఏంతో నేర్చుకోవచ్చు.ప్రకృతి నుండి గొప్ప పాఠం నేర్చుకోవచ్చు.

---అకస్మాత్తు గా దినేష్ అరుస్తుంటాడు---

దినేష్ — ఓహ్...మీరు వింటున్నారా...సునీల్ కంపెనీకి రిజైన్ చేశారు.

శర్మాజీ — దినేష్ మీరేం చెప్తున్నారు ?

| | |
|---|---|
| దినేష్ | హాల్లో టి.వి. వార్తల్లో ఏదో వస్తోంది. ఆ బ్రేకింగ్ న్యూస్ చూడు. ప్రదీప్ దయచేసి టి,వి. సౌండ్ పెంచండి. |

---వాయిస్ ఆఫ్ టి.వి. అనౌన్సర్ ---

| | |
|---|---|
| అనౌన్సర్/యాంకర్ | మా కందిన నమ్మ దగిన సమాచారం ప్రకారం ప్రఖ్యాత ప్రవాస భారతీయుడు, వ్యాపారవేత్త శ్రీ సునిల్ శర్మ గారు తన పదవికి రాజీనామా చేశారు. ఈ సంవత్సరమే అమెరికా ప్రభుత్వం అతడికి “బిజినెస్ మెన్ ఆఫ్ ది ఇయర్” అవార్డు ప్రధానం చేసింది. |
| శర్మాజీ | సునీల్ ఎంత పని చేశాడు ? ఓహ్....రాజు.....దయచేసి నా ఫోన్ తీసుకురా. |

--ఫోన్ బెల్ మ్రోగుతుంటోంది--

| | |
|---|---|
| రాజు | సర్...సునీల్ బయ్యా లైన్ లో ఉన్నారు. |
| శర్మాజీ | అవు....నవును. నీ మాట వినబడుతోంది. నే వింటున్నది నిజమేనా ? ఓ,కే. మీ అమ్మ కూడా వస్తోంది. ఓ.కే. ఫైన్....సంతోషంగా ఉండు. |

---సౌండ్ ఎఫెక్ట్ అఫ్ ది ఫోన్---

| | |
|---|---|
| దినేష్ | శర్మాజీ...ఏంటీ సంగతి ? సునిల్ ఏదో చెబ్తున్నాడు. |
| శర్మాజీ | ఏంలేదు...వచ్చే ఆదివారం అతడు ఇండియా తిరిగొస్తున్నాడు. ఇక అతడు కుటుంబ సహితంగా ఇండియా లోనే ఉంటాడు. |
| ప్రదీప్ | మీరేం చెబ్తున్నారు ? అంత మంచి ఉద్యోగాన్ని ఎవరూ వదులుకోలేరు. |
| శర్మాజీ | ఈ నవతరం గూర్చి మీరేం చెబుతారు ? ఓ.కే. దాన్నిక వదిలేయండి. మూడు రోజుల్లో ఇక్కడికొస్తున్నాడు. |

---దృశ్య మార్పిడి---

------సౌండ్ ఎఫెక్ట్ అఫ్ బెల్ ----

| | |
|---|---|
| దినేష్ | ఓహ్....రాజా...అదిగో సునిల్ వచ్చేసాడు. |
| రాజు | అవును సర్...వాళ్ళిప్పుడే వచ్చారు. బాబూజీ గారు కొంచెం కోపంలో ఉన్నారు . దయచేసి మీరు లోపలి రండి. |

( శర్మాజీ....బిగ్గరగా అరుస్తుంటారు )

| | |
|---|---|
| శర్మాజీ | మీ కోసం నేనెన్నో త్యాగాలు చేశాను. మీ కోసం గొప్ప కలలు కన్నాను. కాని నువ్వేమో ప్రపంచంలోని అతి పెద్ద కంపెనీ ల్లో ఒకటైన దానికి రాజీనామా చేశావ్. |
| సునిల్ | నమస్తే అంకుల్ . |
| శర్మాజీ | ( కోపంతో ) ఓహ్ మైసన్. నువ్వు ఆలోచించాల్సి వుంది. మీ అమ్మతో ఈ విషయం చర్చించావా ? తన జీవితమంతా నీ బాగోగుల కోసం ప్రార్ధించింది.ఎన్నో బాధలు భరించింది. నువ్వేమో ఆవిడ చెప్పేది వినకుండా ఎంతో లాభదాయకమైన ఉద్యోగం వదులుకున్నావ్. |
| దినేష్ | శర్మ గారూ. దయచేసి శాంతించండి. ఆయన్ని కొంత సేపు విశ్రాంతి తీసుకోనివ్వండి. కూర్చో సునీల్. దయచేసి ఇక్కడికి రండి. |
| సునిల్ | అంకుల్. ఫరవాలేదు. పాపాను కొనసాగ నివ్వండి. నన్నడానికి అతనికి పూర్తి హక్కులున్నాయి. పాపా నా విలాసవంతమైన జీవితం వదులుకున్నది ఎవరి కోసం ? |
| శర్మాజీ | ఎవరికోసం. కేవలం నీ అహంకారాన్ని తృప్తి పరచడానికి ( కోపంతో ) |
| తల్లి | దయచేసి వాడు చెప్పేది కొంచెం వినండి. |
| సునిల్ | యస్ పాపా...నా పిల్లల కోసం, పాపా కోసం, నా తల్లి కోసం, నా కుటుంబం కోసం...నా మాతృ భూమి కోసం. |
| ప్రదీప్ | నువ్వేం చెప్పాలనుకుంటున్నావ్ కొడుకా ? |
| సునిల్ | నేను చేసింది సరైనదే అంకుల్. నేనెంతో డబ్బు సంపాదించాను కాని నాకు మనశ్శాంతి లేదు. నేను భూమాతను దోచుకొన్నాను. చమురు, ఖనిజాలు, బొగ్గు మొదలగునవి తవ్వుకున్నా. చెట్లను నరికా. డబ్బు మీద వ్యామోహంతో ఏర్ ప్యూరిఫైయర్లను అమ్మా. |
| శర్మాజీ | నువ్వేం చెబుతున్నావ్ కొడుకా ? ( డిప్రెషన్ తో ) |
| సునిల్ | అవును పాపా. మన భూమి సుఖంగా బ్రతకడానికి కావలసినవన్నీ ఇచ్చింది. కాని మన దురాశను తీర్చడం ఆవిడకు అసాధ్యం. మన భూమి ఎన్నో వనరులను సమూర్చింది కానీ మనమేమో వాటికి |

డబ్బుతో విలువకట్టాం. భూమాత తన కోసం ఏడవడం లేదు. మన అస్థిత్వం కోసం ఏడుస్తుంది.

ఉమాకాంత్ సునీల్ నిన్ను చూసి మేమంతో గర్వపడుతున్నాం.

సునిల్ అవును ఉమాకాంత్ అంకుల్. ప్రకృతి వనరులను మనం ఇలాగే దోచుకుంటూ పోతే, భూమాత తనదైన అడుగులు వేయక మానదు. కొత్త  జీవ వలయం ప్రారంభమయ్యే రోజు ఏంతో దూరం లేదు. కానీ ఆ వలయంలో మనముండం. జీవం ఉంటుంది. కానీ ఇతర రూపాల్లో.

శర్మాజీ నిన్ను చూసి నేనెంతో గర్వపడుతున్నా కొడుకా. స్వార్ధంతో తెలియని తనంతో నిజాన్నే మరిచిపోయా. నా జీవితంలో నీకు బోధించిన దాన్ని నువ్వు మనస్ఫూర్తిగా ఆచరిస్తున్నావ్.

ప్రదీప్ అవును సునీల్. మా కళ్ళు తెరిపించావ్. శర్మ గారూ మీరు బాగా చెప్పారు. ఈ ప్రకృతి ని మనం డబ్బుతో వెల కట్టలేం.

( ఒకే గొంతుకతో )

----ఎఫెక్ట్ ఆఫ్ లౌడ్ లాటర్---

---S.T వాద్య సంగీతం, క్లోజింగ్ అనౌన్సుమెంట్--

★★★★★★★★★★

సైన్సు క్విజ్

1. ప్రశ్న మన వాతావరణం లో ఉన్న కార్బన్ డై ఆక్సైడ్ స్థాయి ఎంత ?

జ 410 పి.పి.యం. ‘